TIMES OF VARTHA (12-04-24)_times of varha main (13-2).qxd 4/12/2024 6:08 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | బుధవారం, 10 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 275 | పేజీలు 05 | వెల : 6/-


## మోడీ మతోన్మాది కాదు మానవతావాది



### మల్కాజ్ గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

భారత ప్రధాని నరేంద్ర మోడీ మతోన్మాద వాది కాదని మానవతావాది అని మోడీపై విమర్శలు చేసేవారు ఈ విషయాన్ని గుర్తించుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ హితవు పలికారు. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజక వర్గం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులతో గురువారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పార్టీ శ్రేణులు కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ మల్కాజ్ గిరి ఎంపీగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఏ ఒక్కరోజు కూడా పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించి ప్రజల సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంతో తనకున్న అనుబంధం అందరికీ విధితమే అన్నారు. బిజెపి పార్టీ మతోన్మాద పార్టీ అంటూ విమర్శలు చేయడం సరికాదని ప్రజల నమ్మకాలను నిలబెట్టడమే బిజెపి పార్టీ సిద్ధాంతమన్నారు. కరోనా సమయంలో కోట్లకు పడగలెత్తిన వారు సైతం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భగవంతుడిపై భారం వేశారని గుర్తు చేశారు. హిందువుల సాంప్రదాయాలను గౌరవిస్తూ హిందూజాతి అభ్యున్నతికి బిజెపి కృషి చేస్తుందన్నారు. తాను హైదరాబాదులో హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న సమయంలో విద్యార్థుల కష్టాలను స్వయంగా అనుభవించానన్నారు. హాస్టల్లో వడ్డించే పప్పు చారు మాదిరిగా,చారు మంచినీళ్ల మాదిరిగా ఉండేదని తన గతాన్ని గుర్తు చేసుకున్నారు ఈటెల రాజేందర్.తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించేందుకు హాస్టల్లో సన్నబియ్యం అందించేలా కృషి చేశానన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీని మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో తనను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పాటు కావడం తధ్యమన్నారు. మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం బిజెపి నాయకులు ఈటల రాజేందర్ కు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి పార్టీ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్,బొక్క నర్సింహారెడ్డి,కొప్పు భాష, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప,ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, బిజెపి సీనియర్ నాయకులు పాండాల శ్రీధర్ గౌడ్, పాండాల శ్రీనివాస్ గౌడ్,మరియు గోవిందా చారి, ఎర్రవెల్లి సత్యనారాయణ, గంగని శ్రీనివాస్,బి జనార్ధన్, ఎర్ర ప్రేమ్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్,పస్పరి వెంకటేష్,భవాని,స్వాతి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలా సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బిజెపి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాబోయే పదేళ్లు కాంగ్రెస్‌దే అధికారం



- రేవంత్ నాయకత్వంలో ఒక్కటిగా ఉన్నాం
- మరోసారి కూడా సీఎం రేవంత్‌రెడ్డే
- మాలో గ్రూపులు లేవు.. ఏక్‌నాథ్ షిండేలు లేరు
- హరీశ్‌రావు, మహేశ్వర్‌రెడ్డివి విజ్ఞత లేని మాటలు
- బీఆర్‌ఎస్, బీజేపీల పనైపోయింది
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో రాబోయే పదేళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీలో గ్రూపుల్లేవనీ, ఏక్‌నాథ్ షిండేలూ లేరని వ్యాఖ్యానించారు. రంజాన్ పండుగ సందర్భంగా గురువారం నల్లగొండ పట్టణంలోని ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనల సందర్భంగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డితో కలసి మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. ఎవరెన్ని మాటలు చెప్పినా రేవంత్‌రెడ్డి ఇంకోసారి సీఎంగా కొనసాగుతారన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో 125 సీట్లను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో ఐదు గ్రూపులు ఉన్నాయంటూ హరీశ్‌రావు, మహేశ్వర్‌రెడ్డి విజ్ఞత లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సీనియర్ నాయకుల సలహాలతో మంత్రులు, ఎమ్మెల్యేలు ఒక్కటిగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో 14 సీట్లు గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాను చనిపోయే వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విషయాల గురించి కానీ, గ్రూపులు ఉన్నాయని కానీ ఇంకోసారి మాట్లాడొద్దని హరీశ్‌రావు, మహేశ్వర్‌రెడ్డిని మంత్రి కోమటిరెడ్డి హెచ్చరించారు. అలానే అకారణ విషయాల్లో తన పేరు ప్రస్తావించొద్దని సూచించారు. ప్రభుత్వాన్ని పడగొడతామని చెబుతున్న బీజేపీ, బీఆర్‌ఎస్‌లు లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు అయినా గెలవాలని సవాల్ విసిరారు.

### షిండేల సృష్టి బీజేపీ పనే

కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు ఉన్నారని మహేశ్వర్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందనీ... మహారాష్ట్రలో అధికారం కోసం ఏక్‌నాథ్ షిండేలను సృష్టించిన ఘనత బీజేపీదేనని ఆయన నిందించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను దించి కిషన్‌రెడ్డిని ఎందుకు మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో కులమతాల మధ్య ఘర్షణలు పెట్టి 370 నుంచి 400 ఎంపీ సీట్లు గెలవాలని బీజేపీ కలలు కంటోందని ఆయన ఎద్దేవా చేశారు. నల్లగొండ ఎంపీగా కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.




## బడుగుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే

7లో..

## ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పాలి




3లో..

## రంజాన్ పండుగ ప్రార్థనలు





8లో..

TIMES OF VARTHA (12-04-24)_times of varha main (13-2).qxd 4/12/2024 6:08 AM Page 2



## జ్యోతిబాపూలేకు నివాళులర్పించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా నివాళులర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జ్యోతిరావు పూలే అందించిన సేవలను, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధి కోసం అనితరసాధ్యమైన రీతిలో కొనసాగించిన కృషిని గుర్తు చేసుకున్నారు. పూలే జయంతి కార్యక్రమంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లా దీవెనలు అందరిపై ఉండాలి

### ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ఫలించాలి

### ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక

### నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర, సోదరిమణులందరికీ భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ లోక్ సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే ఉపవాస దీక్షలు ఫలించాలని, భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ లోక్ సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. సమాజానికి ఉపయోగపడే అల్లా బోధనలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలని చెప్పారు. అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమని, అల్లా దయవల్ల సమాజం బాగుండాలని ప్రకృతి కరణించాలని ముస్లిం సోదరులు చేస్తున్న కటోర ఉపవాస దీక్షలు విజయవంత కావాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పెద్దదిగా భావించే రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా కలిసిమెలసి జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబాటు వేణు రాజ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ భవన్ లో అన్ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వినాయక నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వేణు రాజ్ మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు విద్యలొ సమాన హక్కు లేదని భావించి జ్యోతిబాపూలే ఆయన సతీమణికి విద్యను నేర్పి మహిళలకు విద్యను అభ్యసించే విధంగా పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళల విద్య కోసం పోరాటం చేయడం జరిగిందని, కేవలం అగ్రకులాల వారికి పరిమితమైన విద్యను బడుగు బలహీన వర్గాల ప్రజలకు కూడా అందే విధంగా కృషి చేసిన వ్యక్తి జ్యోతిబాపూలే అని, సమాజంలో సమానత్వం రావాలంటే విద్య ద్వారానే జరుగుతుందని విద్య కొరకు కృషి చేసిన వ్యక్తి జ్యోతిబాపూలే అని ఆయన అన్నారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తు, అలాగే కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలను అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని, అందరికీ చదువు ఎంతో అవసరమని పాఠశాలలు స్థాపించారని, స్త్రీలకు ఆత్మధైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడే సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడని, భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వరుణ్, చింటూ, మాజీ ఎస్సి నాయకులు రాజ్ గగన్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేందర్, రోహిత్, బాబులు, రేవంత్, అక్షయ్, శివ , టీ. వరుణ్ రాజ్, టీ. ప్రణయ్ రాజ్, శ్రీనివాసచారి, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొని యువకునికి తీవ్రగాయాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సిఫారం వద్ద డివైడర్ ను ఢీకొని యువకునికి తీవ్రగాయాలైన ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. కోటగిరి మండలం ఎత్తోండ గ్రామానికి చెందిన సొన్కాంలే కేశవ్ అనే యువకుడు టీఎస్ 16ఈఎం 7148 నెంబరుగల బైక్ పై నిజామాబాద్ నుండి బోధన్ వైపు వెళుతూ ఎమ్మెస్సిఫారం వద్ద కుక్క అడ్డురావడంతో తప్పించుకునే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు డివైడర్ ను ఢీకొట్టడంతో బైక్ పై నుండి పడి తలకు,ముఖానికి ,చేతులకు తీవ్ర గాయాలై తీవ్ర రక్తస్రావమైంది. ప్రమాద ఘటనను గమనించిన స్థానికులు హుటాహుటిన 108లో నిజామాబాద్ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు

## మహాత్మా జ్యోతిరావ్ పూలే ఆశయాలను సాధిద్దాం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వినాయక నగర్ విగ్రహాల పార్కు వద్ద సామజిక తత్త్వవేత, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పులే 198వ జయంతి సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పులే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు మన దేశ ప్రగతి యాత్రలో వెనుకబడటానికి, వందల సంవత్సరాలు విదేశీయుల పాలనలో మ్రగ్గడానికి, మూఢచారాలు ప్రబలడానికి కారణం ప్రజల్లో జ్ఞానం లేకపోవడమే అని గుర్తించి సమాజంలో అందరిని విద్యావంతులను చేయాలనేవిషయంలో శ్రద్ధ వహించకపోవడమేనన్న విషయాన్నీ గ్రహించి జ్యోతిరావు పులే తన జీవితం అంత బడుగు బలహీన వర్గాల ప్రజలకు, స్త్రీలకు విద్య నేర్పించడానికి జీవితాన్ని అంకితం చేసారన్నారు. సత్యశోదక్ సమాజ్ ద్వారా సమాజంలో అసమానతలను, మూఢ నమ్మకాలను రూపుమాపడానికి పోరాటం చేసారని, జ్ఞానం లేకుంటే గౌరవం లభించదని, శిక్షణ లేకుంటే సమాజంలో సంస్కరణ సాధ్యం కాదని, స్త్రీలకు విద్య అందించాలన్న సంకల్పంతో మొదట తన భార్య సావిత్రిభాయ్ కీ విద్య నేర్పి పూణే నగరంలో మొదటిసారిగా బాలికల కోసం ఒక పాఠశాల ను ప్రారంభించాదని అన్నారు. ఆంగ్లప్రభుత్వం పేదప్రజల కొరకు ఉచితంగా చదువు చెప్పించే ఏర్పాటు చేసి వారి అజ్ఞానాన్ని, పేదరికాన్ని తొలగించవలసి ఉందని, ప్రజలు సుఖంగా, సంతృప్తిగా జీవించేటట్లు చూసుకోవడం ప్రభుత్వం బాధ్యత అని, బ్రిటిష్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపిన మహనీయులు పులే అని, పులే దంపతులు ఇరువురు సమాజంలో అసమానతలు, కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాటం చేస్తూ బాల్య వివాహలకు వ్యతిరేకంగా, వితంతు గర్భిణీలకు అండగా, అనాథ పిల్లలను అక్కున చేర్చుకున్న మహనీయులు పులే దంపతులు అని అన్నారు. సమాజం ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసినా, సంఘ బహిష్కరణలు చేసినా చివరికి తండ్రి కూడా ఇంటినుంచి వెళ్లగొట్టినా వనవాసనికి రాముని వెంట సీతలా పులే వెంట సావిత్రి భాయ్ భర్త లక్షసాధనలో తోడుండి ఈ దేశానికి మొదటి పంతులమ్మ అయ్యి వారి జీవితాన్ని పూర్తిగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సమానత్వం కోసం పాటుపద్దారన్నారు. అందుకే జ్యోతిరావు పులే మహాత్ములు అయ్యారని, అందుకే వారి ఆశయ సాధనలో మనందరం నడవలసిన అవసరం ఉందని కాబట్టి ఆ మహనీయుని జయంతి సందర్భంగా ప్రజలందరి అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మహాత్మా పులే ఆశయాలను సాధిద్దాం అని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మీనారాయణ, రాజు, నాగరాజు, గిరిబాబు, నరేష్ రాజ్ కుమార్, కిషోర్, నరేష్, సురేష్, నందకిషోర్, దండు శ్రీకాంత్, పండు ప్రవీణ్, మారుతి, భూమేష్, భాస్కర్, కృష్ణ, సాయి, శ్రీనివాస్, మఠం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య క్షత్రియ మరాఠ సమాజ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

### అధ్యక్ష కార్యదర్శులుగా దిగంబర్ రావు, నరేందర్


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాదు నగరఆర్య క్షత్రియ మరాఠ సమాజ్ నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం నిజామాబాదు నగరంలోని నాందేవ్ వాడ విఠలేశ్వర ఆలయంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా డిగంబర్ రావ్ పవార్, ప్రధాన కార్యదర్శిగా నరెందర్ కదం, కోశాధికారిగా జ్యోతిష్వర్ సంత్ పాలేనిలు ఎన్నికయ్యారు. నిజామాబాద్ నగరంలోని నాందేవ్‌వాడలో మరాఠ సమాజ్‌ను 50 సంవత్సరాల క్రితం స్థాపించడం జరిగిందని నూతన అధ్యక్షుడు డిగంబర్ రావ్ పవార్ ఈ సందర్భంగా చెప్పారు. మరాఠ సమాజ్ అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## కుల, మత వివక్షత లేని సమాజం కోసం పోరాడుదాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కుల, మత వివక్షత లేని సమాజం కోసం పోరాడాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆద్వర్యంలో నిజామాబాద్ నగరం వినాయకనగర్ లో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దేశంలో అంటరానితనం కుల వివక్షతలు లేని సమాజాన్ని కోరుకున్నాడని, నేడు దేశంలో అసమానతలు పెరిగిపోయాయని, దేశ వనరులనూ అంబానీ అదనిలకు కట్టబెడుతున్నారని, నేటి పాలకులు క్రింది వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం లేదని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని వీటిని జ్యోతిరావు పూలే ఉద్యమస్ఫూర్తితో తిట్టుకొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల సత్యం, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, పిడిఎస్యు జిల్లా నాయకురాలు దేవిక, ఐఎఫ్టియు నగర నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే దంపతులకు భారత రత్న అవార్డును ప్రకటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మహాత్మ జ్యోతిబాపూలే దంపతులకు భారతరత్న అవార్డును ప్రకటించాలని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవీడి వినోద్ కుమార్ అన్నారు. జ్యోతిభా పూలే 198వ జయంతి సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లోని జ్యోతిభా పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ 170 సంవత్సరాల కింద నే అనేక పాఠశాలలు స్థాపించి బహుజనుల అభివృద్ధికి వారిని చైతన్యం చేశారన్నారు. అలాంటి సంఘ సంస్కర్తకు భారత రత్న అవార్డుతో భారత ప్రభుత్వం సత్కరించాలన్నారు. బిసి కుల గణన చేపట్టి వెంటనే దామాషా ప్రకారం బిసి లకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. బిసి లకు క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని, బిసి ఉద్యోగు లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు రవికుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి రాజు, గౌరవ సలహాదారులు రమణ స్వామి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షుడు గంగోనె సంజీవ్, డిచ్ పల్లి మండలం అధ్యక్షుడు కొట్టాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా టీ ఎస్ యుటిఎఫ్ నిజామాబాద్ జిల్లా కమిటీ పక్షాన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు డి. సత్యానంద్, జిల్లా కార్యదర్శులు జి. గంగాధర్, ఎన్. రాజారామ్, జి. ఆనందం, జిల్లా కమిటీ సభ్యులు పి. వినోద్, ఎస్. గంగాధర్, టి. కపిల్ దేవ్, ఎల్. శంకర్, ఎం.భాజన్న, ఎం.రవీందర్ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు, ఘన నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సామాజిక విప్లవ కారులు, సంఘ సంస్కర్త, బడుగులకు విద్య ప్రదాత, బీసీల జాతి పిత మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతిలి సందర్భంగా హనుమాన్ జంక్షన్, వినాయక్ నగర్ వద్ద గల పూలే విగ్రహానికి బో సీ సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే కేవలం బడుగు బలహీనవర్గాలకె సేవ చేయలేదని గుర్తు చేశారు. సమాజంలో వెనుకబడిన ప్రతి ఒక్కరి గురించి పోరాడిన గొప్ప నాయకుడు మహాత్మ జ్యోతిబాపూలే అని పేర్కొన్నారు. అగ్రవర్ణాల పేదలకు, వితంతువుల కోసం ఎస్సీ, ఎస్టీ, బిసి ఇలా ప్రతి జాతి కోసం, ప్రతి కులం వారి కోసం పోరాడిన ఏకైక వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని గుర్తు చేశారు. తన భార్యకు విద్యను నేర్పి తన భార్యను భారత దేశ ప్రథమ ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన గొప్ప దార్శనికుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. సమాజం బాగుపడాలంటే మహిళా చైతన్యం ముఖ్యమని, మహిళా చైతన్యం విద్యతోనే సాధ్యమని గ్రహించి ఆ విధంగా మహిళలకు విద్యను నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. మహిళలు బాగు పాడితే కుటుంబం బాగు పడుతుందని అని చెప్పి తన భార్య ద్వారా మహిళలకు విద్యను నేర్పిన విద్య ప్రదాత భారతదేశ ముద్దుబిడ్డ మహాత్మ జ్యోతిబాపూలే భారతదేశానికొక గొప్ప వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, కరిపె రవిందర్, దర్శనం దేవేందర్, మాడవేడి వినోద్ కుమార్, పోల్కం గంగాకిషన్, శంకర్, శ్రీలత, లక్ష్మణ్ గౌడ్, కోడూరు స్వామి, బసవ రాజు, రమణ స్వామి, గోపాల కృష్ణ, సంజీవ్ పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-04-24)_times of varha main (13-2).qxd 4/12/2024 6:08 AM Page 3



# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

**ఆరు గారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టిన ఘనత కాంగ్రెస్ కే దక్కింది**

**కెసిఆర్ ను ఎందుకు గెలిపించుకోలేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో నీరు లేదు, కరెంటు కోతలు మాత్రమే**

**బీఆర్ఎస్ సన్నాహక సభలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, బాజిరెడ్డి గోవర్ధన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని నిజామాబాద్ రూరల్, అర్బన్ మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో టిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు నీరు అందక ఆత్మహత్య లకు పాల్పడుతున్నారన్నారు. నీరు లేక, కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. అదే విధంగా కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన అమౌంట్ ను ఇస్తున్నారన్నారు. తులం బంగారం ఇప్పటివరకు ఎవరికైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. అనేక సమస్యలతో ప్రజలు బాధలు పడుతుంటే ప్రజల సమస్యలు పరిష్కరించకుండా చోద్యం చూస్తున్నారని వారు ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఎంపీగా ఉన్న అరవింద్ జిల్లాకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. పసుపు బోర్డు పేరుతో ఎంపీగా గెలిచిన అరవింద్ మళ్లీ అదే పేరుతో గెలవాలని చూస్తున్నారన్నారు. ప్రస్తుత పరిణామాలన్నీ చూస్తున్న ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎందుకు గెలిపించుకోలేదు అని ప్రజలు ఆలోచన చేస్తున్నారన్నారు. అందుకే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించి ఢిల్లీలో గొంతును వినిపించాలన్నారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలకు ఎంపీ సీట్లతో బుద్ధి చెప్పాల్సిన అవసరం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రజలు 6 గ్యారంటీలను ఇవ్వని ప్రభుత్వాన్ని నిలదీస్తూ పసుపు బోర్డు ఇవ్వని అరవిందును నిలదీస్తూ బాజిరెడ్డి గోవర్ధన్ ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్, వీజీ గౌడ్, సిర్ప రాజు, దారం సాయిలు, సుజిత్ సింగ్ ఠాకూర్, సుదాం రవిచందర్, సత్యప్రకాశ్, ప్రభాకర్ రెడ్డి, ఎనగందుల మురళి, పంచరెడ్డి సురేష్, ప్యాట సంతోష్, మధుకర్ రెడ్డి, విట్టల్, రామకృష్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించిన వ్యక్తి పూలే

**మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మహాత్మా జ్యోతి రావుపూలే జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్ నందు జ్యోతి రావు పులే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అదేవిధంగా వినాయక నగర్లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఆకుల లలిత మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఎంతో ఆదర్శమైన వ్యక్తి అని, మహిళల అభ్యున్నతి కోసం, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అని అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే పురుషులతో సమానంగా మహిళకు విద్య అవసరం అని భావించిన పులే, ఆయన సతీమణితో కలిసి మొదటి మహిళా పాఠశాలను ప్రారంభిం చారని, మొదటగా ఆయన సతిమానికే విద్యనేర్పి ఆదర్శంగా నిలిచారన్నారు. సమాజంలో అణగారిన వర్గాల ప్రజల మీద చూపిస్తున్న వివక్ష పోవాలని, కులాల వారీగా ప్రజలను విభజించి తక్కువ చేయడం సరికాదని పోరాడిన వ్యక్తి అని ఆమె అన్నారు. మద్యపాన నిషేదం కోసం పోరాటం చేశారని, జ్యోతి రావు పులే చూపిన మార్గంలో అందరూ నడవని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, నగర మహిళా అధ్యక్షురాలు రేవతి, స్వామి గౌడ్, పోల ఉష, చంద్రకళ, గాజుల సుజాత, ప్రమోద్, సునంద, విజయలక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో జ్యోతిబా పూలేకు ఘన నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మహాత్మ జ్యోతిబాపూలే 198వ జన్మదినాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఎంప్లాయిస్ జే ఏ సి జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన నగరంలో గల వినాయక నగర్ మహనీయుల విగ్రహాల సమూహంలో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిబాపూలేను స్మరించుకొని ఆయన ఆశయ సిద్ధికి పాటుపడుతామని తెలియజేస్తూ... బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి జరిగినప్పుడే ఈ ప్రజాస్వామ్య రాజ్యంలో స్వేచ్ఛ సమానత్వ సౌభ్రాతత్వం పెంపొందించ బడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి. దినేష్ బాబు, ఉమా కిరణ్, ప్రమోద్, సలహాదారులు ఆకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన బి ఆర్ఎస్ చెందిన ఎంపీటీసీ సభ్యులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతంపల్లి గ్రామ ఎంపీటీసీ సభ్యులు మంజుల సంజీవరెడ్డి, మండల కేంద్రానికి చెందిన ఉప్పల బాబు కాంగ్రెస్ లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దీక్షా స్వాముల మహా మండల పూజా కరపత్రాల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



శ్రీ ఆంజనేయ స్వామి దీక్ష స్వాముల 15వ సామూహిక మహా మండల పూజ కరపత్రాలను బుధవారం బాన్సువాడ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ విద్య జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి కరకములచే ఆవిష్కరించడం జరిగింది. బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఏ రువాలా కృష్ణారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై మార్గదర్శకం చేశారు. హనుమత్ దీక్ష పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ మహారాజ్ వారి ప్రత్యేక పర్యవేక్షణలో సామూహిక మండలం మహా పూజ మహెూత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు. మార్చి 13 శనివారం ఉదయం గణపతి హెూమం తో ప్రారంభించబడి లక్ష నాగవల్లి దళార్చన, లక్ష హనుమాన్ చాలీసా పారాయణం ,మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ తో పాటు సాయంత్రం పంచామృత అభిషేకాలతో ప్రత్యేక పూజలు హారతు లు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. భక్తులు, హిందూ బంధువులు, అమ్మసాములు, యువకులు, అందరూ సకాలంలో అధిక సంఖ్యలో హాజరై శ్రీ ఆంజనేయ స్వామి దీక్ష స్వాముల మహా మండల పూజ మహెూత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ దీక్ష సేవాసమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శులు అంబిలి పూర్ రాజు స్వామి, పాలకుర్తి దత్తు స్వామి, తోపాటు బాన్సువాడ మండల కన్వీనర్ గాండ్ల తేలి కన్వీనర్స్ గో క న్ శంకర్ గౌడ్, (ఆర్టీసీ), పల్లికొండ సాయికుమార్, తోపాటు భూసా నవీన్ గుప్తా స్వామి, పడి గే ల శ్రీనివాస్ గుప్త స్వామి, సాయిబాబా గౌడ్ స్వామి, నరేష్ స్వామి, పడిగెల వినోద్ గుప్తా స్వామి, సాయి కిరణ్ స్వామి, తోపాటు హనుమాన్ మాల ధరించిన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్‌కి హనుమాన్ మహా మండల పూజ ఆహ్వానం కరపత్రాలను అందించిన దీక్షా స్వాములు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ విద్యా జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో ఏప్రిల్ 13 శనివారం నిర్వహించే శ్రీ ఆంజనేయ దీక్ష స్వాముల మహా మండల పూజ మహెూత్సవ వేడుకల ఆహ్వాన పత్రాన్ని గురువారం ఉదయం మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో ఆయనకు ప్రత్యేకంగా కలిసి అందించారు. మండల పూజకు విచ్చేసి మారదర్శనం చేయాలని కోరారు. హనుమాన్ మాల ధరించిన స్వాముల కోరిక మేరకు సాయంత్రం వేళ తప్పకుండా హాజరవుతానని మాట ఇచ్చినట్లు దీక్షా స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శులు అంబిలిపూర్ రాజస్వామి పాలకుర్తి దత్తు స్వామి బోధన్ డివిజన్ కన్వీనర్ కందారే శివ ప్రసాద్ (చిన్న పటేల్ ),బాన్సువాడ మండల కన్వీనర్ గాండ్ల తేలి ఉమా మహేష్ కుమార్ స్వామి, తోపాటు ప్రతినిధులు తులసి రామ్ మారుతి స్వామి, కల్వరాల గోపికృష్ణ గౌడ్ స్వామి భూసా నవీన్ గుప్తా స్వామి, పడిగల శ్రీనివాస్ గుప్తా స్వామి, దుర్గి శ్రవణ్ స్వామి, కాళ్ల గడ్డ నరేష్ స్వామి , డి .రాజు స్వామి, కొఠారి శివరాజ్ అప్ప స్వామి, తోపాటు శ్రీ హనుమాన్ మాలా ధరించిన స్వాములు, తదితరులు, పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణంలోని హాల్ లో మహాత్మా జ్యోతి బా పులే జయంతి వేడుకలు ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బా పులే గొప్ప సంఘసంస్కర్త సామాజికవేత్త రచయిత అయిన 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర పూణేలోని చిమాన భాయి గోవిందరావుపులే లకు జన్మించారని, మాలే వర్గంలో జన్మించిన జ్యోతిబాపూలే విద్యను ప్రాథమిక స్థాయిలోనే నిలిపివేసిన తండ్రి తన వెంట పొలాలకు తీసుకెళ్లేవాడు "మాలె" వర్గంలో విద్యకు ప్రాధాన్యమిచ్చే వారు కాదు ఆయనకున్న తెలివితేటలు గమనించిన ఒక వ్యక్తి ఆయన తండ్రిని ఒప్పించి 1947 ఆంగ్ల విద్యలో ఉన్నత విద్యను అభ్యసించాడన్నారు. సావిత్రిబాయి పులే తో వివాహమైన అనంతరం జ్యోతిబాపూలే సమాజంలోని అంట రానితనాన్ని స్త్రీల పట్ల వివక్షత గమనించి దానిని నిరోధించడానికి తన భార్య సావిత్రిబాయి పులేను విద్యను నేర్పించాడన్నారు. వారిద్దరూ కలిసి పూణేలో మొట్టమొదటిసారిగా బాలికల కోసం ప్రత్యేకమైన పాఠశాలలను ఏర్పాటు చేయడంతో శ్రీవిద్యకు శ్రీకారం చుట్టిన మహనీయుడు జ్యోతిబాపూలే అని కొనియాడారు. ఆయన రచనలు" గులాంగిరి" "తృతీయ రత్న" ప్రజల్లో చైతన్యాయం నింపాయని, సమాజంలోని కుల వ్యవస్థ మూఢనమ్మకాలు స్త్రీలపై వివక్షత వ్యతిరేకంగా పోరాడి సమాజ శ్రేయస్సు "సత్యశోధక్ సమాజాన్ని," స్థాపించి సామాజిక అభివృద్ధి కోసం కృషి చేసిన జ్యోతిబాపూలే అందరు ఆదర్శం తీసుకొని ఆయన బాటలు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అందెల దీపక్, న్యాయవాదులు పులి జైపాల్, కేశవరావు, శివాజీ బోస్లే, ప్రేమ్ శాంతి కుమార్. బిట్ల రవి, రేంజర్ల సురేష్, రంజిత్, సుతారే, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**నూతన దుస్తులు, తీపి వంటకాలతో వేడుకలు**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఉమ్మడి కొత్తగూడ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను కొత్తగూడ మజీద్ ఏ అర్ఫాత్ అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈద్ గాలను హంగు అర్భటాలతో ఏర్పాటు చేశారు. రంజాన్ మాస ఉపవాస దీక్షలు బుధవారం నాటితో ముగియడంతో గురువారం ఉదయం ముస్లిం సోదరులు వేకువ జామున నుండి తల స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి చిన్న పెద్ద అంతా కలిసి ప్రత్యేక నమాజు కై కొత్తగూడ ఈద్ గా చేరుకున్నారు.. మౌలానా ముదస్సిర్ ఖురాన్ పఠించి ప్రత్యేక నమాజ్ ఈదుల్ ఫితర్ నమాజ్ పాటించారు. చిన్న, పెద్ద అంతా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని అలై బలై చేసుకున్నారు. అక్కడి నుండి నేరుగా ముస్లిం సోదరులంతా ఖబ్రస్తాన్ చేరుకొని సమాధులవద్ద పూలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం తమ తమ ఇళ్లను చేరుకొని తల్లి దండ్రుల ఆశీర్వాదం తీసుకొని కుటుంబ సభ్యులకు, బందువులకు శుభాకాంక్షలు తెలియ జేసి ఇరుగు పొరుగు వారికి తీపి పదార్థాలు పంపించి ఇళ్లల్లో వండిన రకరకాల వంటకాలు కుటుంబ సమేతంగా అరగించారు. ఈ వేడుకల్లో ముస్లీం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు..

**ఈద్గాలవద్ద ప్రత్యేక ప్రార్థనలు..**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రముతో పాటు వివిగ్రామాలలో మైనార్టీ సోదరులు పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక సామూహిక ప్రార్తనలు చేశారు. ఈ కార్యక్రమములో జిల్లాపరిషద్ చైర్మెన్ దాదాన్నగారి విఠల్ రావు, మాక్లూర్ మాజీ సర్పంచ్ బి అశోక్ రావు పాల్గొని మైనారితో సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా మైనార్టీ సోదరులు నెలరోజులు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి విరమణ తరువాత ఈ పండుగను జరుపుకొంటారని ఈ పండుగ శాంతికి ప్రేమ అనురాగాలకు ప్రతీక యని అన్నారు. కార్యక్రమములో మైనార్టీ పెద్దలు లాయక్ అలీ, అబ్దుల్ రహేమాన్ బి ఆర్ ఎస్ విలేజ్ ప్రసిడెంట్ తాజు, మండల కో ఆప్షన్ మెంబర్ కోక హైమద్ మండల బి ఆర్ ఎస్ మైనార్టీ అధ్యక్షులు కరీం, కాజామియా, సోఫి, ముస్తఫా, హలీం, మోహిజ్, అన్ను, జాఫర్, ఫారుక్, ఇమ్రాన్, హైమద్ పాషా,ఇలియాస్ ,సిద్ధిఖ్,రసీద్,ఖాసీం,,ఆరీఫ్, ఖాజా,శారు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
10-04-2024


# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణం, మండలంలో ఈదుల్ ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని ముస్లీంలు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మార్కెట్, పాతబస్టాండ్ ప్రాంతాలలో కల ఈద్గాల ప్రాంగణంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా ఆచరించారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక వస్త్రధారణ, సంప్రదాయ దుస్తులతో ముస్లీంలు సందడి చేశారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మహ్మద్ ప్రవక్త బోధించిన అంశాలను మత గురువులు ఉపదేశించారు. అనంతరం వయస్సు, కుల, మత తారతమ్యం లేకుండా ఒక్కరినొక్కరు ఆలింగనం చేసుకుంటూ, పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లీం మత గురువులు, పెద్దలు మాట్లాడుతూ ముందుగా రంజాన్ పండుగ ప్రాముఖ్యతను గురించి వివరించారు. కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం వచ్చే రంజాన్ వేడుక మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. హిందూ, ముస్లీంలు ఐక్యతతో కలిసిమెలిసి పండుగలు నిర్వహించుకుంటారన్నారు. అల్లా దయవల్ల ప్రజలందరూ సుఖశాంతులతో కలిసిమెలిసి, ఆనందంగా జీవించేలా చూడాలని భగవంతుని కోరారు. పట్టణంలోని ఈద్గాలను ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, సీనియర్ పాత్రికేయుడు ఎండి మునీర్‌లు సందర్శించి, ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా ఆజాం ఆలీ, ఎండీ అబ్బాస్, అమీన్, మజార్, సలామొద్దీన్, అజారుద్దీన్, పాషా, కబీరుద్దీన్, సర్వర్, చాంద్ పాషా, జావిద్ ఖాన్, ఫక్రులు, హుదా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రక్త దాత నాగేందర్‌కు జేసిఐ ఆధ్వర్యంలో ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

50 సార్లు రక్తదానం చేసి గవర్నర్ నుంచి ప్రశంసలు అందుకున్న కస్తూరి నాగేందర్ ను జేసీఐ ఇందూర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జేసీఐ ఇందూర్ అధ్యక్షుడు కే. మనోజ్ కుమార్ మాట్లాడుతూ నాగేందర్ 50 సార్లు రక్తదానం చేసి ఎంతో మందికి ప్రాణ దానం చేయడం ఆదర్శనీయమన్నారు. ఆయనను స్ఫూర్తితో మరికొందరు రక్తదానం చేస్తున్నారన్నారు. అనంతరం ఇటీవల జేసీఐ ఆధ్వర్యంలో ఇందూర్ రెడ్ క్రాస్ సంస్థలో రక్త దానం చేసిన వారికీ అభినందిస్తూ సర్టిఫికెట్ లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జేసీఐ ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, కోశాధికారి సందీప్, ప్రాజెక్ట్ చైర్మన్ జైపాల్, జోన్ ఆఫీసర్ నయన్, సభ్యులు డాక్టర్ అమర్ నాథ్, ప్రవీణ్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి బాపులే జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని జంగంపల్లి మహాత్మ జ్యోతి బాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత మహాత్మా జ్యోతిబాపూలే అడుగుజాడలో నడవాలని సూచించారు.

## కుల మతాలకు అతీతంగా స్నేహ బంధం



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన మిత్రులు మహమ్మద్ అశ్రారుద్దీన్ కు రంజాన్ పర్వదినాన శుభాకాంక్షలు తెలిపినటువంటి అయ్యప్ప మాలధారణ చేసినటువంటి అన్నపూర్ణేశ్వరి ట్రావెల్స్, బొమ్మని రఘు గౌడ్,మిత్రునికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపినారు. స్నేహానికి కావలసింది కులం మతం కాదని ఏం మతం వారైనా ఏ కులం వారైనా వాళ్ల సంప్రదాయాలను గౌరవిస్తూ కలిసిమెలిసి ఉండడమే మంచి సమాజాన్ని నెలకొల్పగలదని తెలిపారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా రంజాన్ పండగ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నెల రోజులుగా ఆధ్యాత్మిక చింతనలో గడిపిన ముస్లింలు, దానధర్మాల పండుగలా భావించే ఈద్-ఉల్-ఫితర్(రంజాన్)ను గురు వారం ఎడపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా జరుపు కున్నారు.సామరస్య భావాలకు,సమున్నత జీవన విధానానికి ప్రతీకగా, పరస్పర ప్రేమ, శాంతి, సహనాన్ని ప్రబోధించిన రోజుగా భావించే ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా మండల కేంద్రంతో పాటు నెహ్రూనగర్ , జాన్కంపేట్,కుర్నపల్లి, ఏఆర్పీ క్యాంప్ గ్రామాల్లో ముస్తాబు చేసిన ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసారు.గత నెల 12వ తేదీ నుంచి రంజాన్ మాసం ప్రారంభం కాగా గురువారంతో ముగిసింది.నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు దీక్షలు విరమించి ఈద్- ఉల్- ఫితర్‌ను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈద్- ఉల్- ఫితర్‌ను దానధర్మాల పండుగగా భావించి నిరుపేదలను విస్మరించకూడదనే ఉద్దేశ్యంతో ముస్లింలు తమకు తోచిన మేరకు దానం చేశారు. పండుగ రోజున ముస్లింలు ఉదయమే స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్ద,మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసారు. మసీదులో,ఈద్గాల్లో ప్రార్థనల అనంతరం మత పెద్దల సందేశాలను శ్రద్ధగా విని ఒకరినొకరు ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు (ఈద్ముబారక్) తెలుపుకున్నారు.

## తాహర్బిన్ హమ్దాన్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని జర్నలిస్టుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ టీపిసిసి ఉపాధ్యక్షుడు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హందన్ కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో జర్నలిస్టులు అంతా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఆయనకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కర్క రమేష్, శివ ఠాకూర్, జైపాల్, కే. వెంకటరమణ, హేమంత్, విజయ్ కుమార్, ప్రీతం రెడ్డి, జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

## బోర్లంలో మహాత్మ జ్యోతిరావు పూలె జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో సామజిక అసమతల మీద అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంగసంకర్త మహాత్మ జ్యోతిరావు పూలె జయంతి ని బోర్లం అంబేద్కర్ చౌరస్తా లో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం లో మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ నర్సింలు, బోర్లం బిఆర్ఎస్ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, రెడ్డి సంగం అధ్యక్షులు పెద్ద పట్లోళ్ల పర్వం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ లు మంద శ్రీనివాస్, మమ్మాయి కాశీరం, బి ఆర్ ఎస్ నాయకులు కే. విద్యాసాగర్ రెడ్డి ,సయ్యద్ జలీల్, దళిత సంగం నాయకులు మన్నె చిన్న సాయిలు, నల్లోళ్ల సాయిలు, డాక్టర్ సాయిలు, పూజం జీవన్, మన్నె నడ్పి సాయిలు, తదితరులు, పాల్గొన్నారు

## ఘనంగా రంజాన్ వేడుకలు



టైప్స్ ఆఫ్ వార్త - మెండోరా

పోచంపాడు దూదిగాం వివిధ గ్రామాల్లోని ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ జరుపుకున్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు వద్ద చేరుకొని ప్రత్యేక ప్రార్థన చేసినారు. సోదర భావంతోటి ఒకరినొకరు కౌగిలింతులతో కులమత బేధం లేకుండా ఒకరు ఒకరు సహకరించడం జరిగింది ఈ సందర్భంగా మెండోరా ఎస్సై శ్రీనివాస్ యాదవ్ బందోబస్తు నిర్వహించారు.

## షబ్బీర్ అలీ సోదరుని కలిసిన డీసీసీబీ డైరెక్టర్లు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సోదరుడు నహీమ్ ను ఉమ్మడి నిజాంబాద్ జిల్లా సహా కార బ్యాంకు డైరెక్ట్ గా లింగాల కిష్ట గౌడ్, సిద్ధ రాములు, కలిశారు. ఈ మేరకు వారు ఆయనకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

రంజాన్ పర్వదినం సందర్భంగా బస్వాపూర్ లో ముస్లింలు భక్తి శ్రద్ధలతో స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక నమాజులు ఆచరించారు. నిన్న నెలవంక కనిపించడంతో నేడు ఈద్ ఉల్ పి తార్ జరుపుకున్నారు. గత 30 రోజులుగా ఉపవాస దీక్షలు విజయవంతంగా పూర్తి చేసిన వారు నెలవంకను చూసి సంబరాలు నిర్వహించారు. నమాజుల అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలింగనం చేసుకున్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరారు.

## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ముస్లిం సోదరులు మసీదులు, ఈద్గాల వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మత పెద్దలు రంజాన్ విశిష్టతను తెలియజేశారు. శాంతి, సహనం, ఓర్పు ఇస్లాం గొప్పతనాన్ని తెలియజేస్తుందని అభివర్ణించారు.ముస్లిం సోదరులను, హిందూ సోదరులు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు. హిందూ ముస్లిం ఐక్యతను చాటి చెప్పారు. ప్రత్యేక ప్రార్థనల్లో మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



సామాజిక విప్లవ కారులు, సంఘ సంస్కర్త, బడుగులకు విద్య ప్రదాత, బీసీల జాతి పిత మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతిసందర్భంగా బాన్సువాడ పట్టణంలోని బీసీ హాస్టల్ లో పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు. ఈ సందర్భం లో బీసీ విద్యార్థి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే కేవలం బడుగు బలహీనవర్గాలకె సేవ చేయలేదని గుర్తు చేశారు. సమాజంలో వెనుకబడిన ప్రతి ఒక్కరి గురించి పోరాడిన గొప్ప నాయకుడు మహాత్మ జ్యోతిబాపూలే అని పేర్కొన్నారు. అగ్రవర్ణాల పేదలకు, వితంతువుల కొరకు, ఎస్సీ ఎస్టీ బిసి ఇలా ప్రతి జాతి కొరకు ,ప్రతి కులం వారి కొరకు పోరాడిన ఏకైక వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని గుర్తు చేశారు. తన భార్యకు విద్యను నేర్పి ,తన భార్యను భారత దేశ ప్రథమ ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన గొప్ప దార్శనికుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. సమాజం బాగుపడాలంటే మహిళా చైతన్యం ముఖ్యమని, మహిళా చైతన్యం విద్యతోనే సాధ్యమని గ్రహించి ఆ విధంగా మహిళలకు విద్యను నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. మహిళలు బాగు పాడితే కుటుంబం బాగు పడుతుందని అని చెప్పి తన భార్య ద్వారా మహిళలకు విద్యను నేర్పిన విద్య ప్రదాత భారతదేశ ముద్దుబిడ్డ మహాత్మ జ్యోతిబాపూలే భారతదేశానికొక గొప్ప వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నిఖిల్. రాఘవ. సాయి . కిరణ్. .పవన్. పాల్గొన్నారు

## ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మహత్మ జ్యోతిబాపూలే జయంతిని ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాన్సువాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మెరిల్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బడుగు నిమ్న వర్గాల ఆశాజ్యోతి , భారత ప్రథమ సామాజిక తత్వవేత్త అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి మహత్మ జ్యోతిరావు బాపులే అని అన్నారు. బీసీ, ఎస్సీ ,ఎస్టీ, అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన, పేదల ఆశాజ్యోతి మహత్మ జ్యోతిబాపూలే అని, బాల్యవివాహాలు నిరక్షరాస్యతను నిర్మూలించడంలో ఆయన పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, ఆయన చేసిన సేవలను కొనియాడి, ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్



వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ,జిల్లా అధ్యక్షులు బంగారు రవి, ఏ ఎస్ ఆర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంగు బాలకృష్ణ ,రాజారాం, పాండురంగం సభ్యులు టేకుర్ల విజయ్, లక్ష్మణ్, గంగారాం, విజయ్,పర్వయ్య,రాథోడ్ జీవన్, గోపాల్,లక్ష్మణ్,గంగాధర్,రవి మోహన్, దత్తు, రాములు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
10-04-2024
5

# కాకా వెంకటస్వామి కుటుంబంపై రఘునాథ్ వాక్యాలు అర్థరహితం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దివంగత నేత కాకా వెంకటస్వామి కుటుంబంపై అనవసరమైనటువంటి మాటలు మాట్లాడుతూ, వివేక కుటుంబం ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించడం అర్థరహితమని, రఘునాథ్ అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్ ఆరోపించారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కాకా కుటుంబం గత 70 సంవత్సరాల నుంచి ప్రజలకు సేవ చేస్తున్నప్పుడు ఆ సేవలన్నీ చూడడానికి, రఘునాథ్ ప్రాంతంలోనే లేడు అని తెలిపారు. గత 7,8 సంవత్సరాల నుంచి రాజకీయాల కోసం మంచిర్యాలకు వచ్చి, తెలిసి తెలియని మాటలు మాట్లాడడం సరికాదని సూచించారు. కాకా వెంకటస్వామి కుటుంబం పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి 7గురు ఎమ్మెల్యేల నియోజక వర్గాలలో పదివేలకు పైగా బోర్వెల్ వేయిపించడం జరిగిందని, అదేవిధంగా,చెక్ డ్యాములు కట్టించడం సైతం నిర్మించారని గుర్తు చేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థి ,విద్యార్థులకు గదులు సరిపోకపోతే అదనపు గదులు కట్టించి, వారు కూర్చోవడానికి వేలాది బెంచీలు అందించారని తెలిపారు.బీద కుటుంబంలో చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా ఉంటుందని, కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, తర్వాత ఇంటికి ఒక మిషన్ చొప్పున దాదాపు 2500 కుట్టు మిషన్లు మహిళలకు ఇవ్వడం జరిగిందన్నారు. మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాలలో రెండు నియోజకవర్గాలలోని మందమర్రి లో 6 ట్యాంకర్లు, బెల్లంపల్లిలో 4 ట్యాంకర్లు , కాసీపేటలో 2 ట్యాంకర్లు, రామకృష్ణాపూర్ లో 3 ట్యాంకర్లు పెట్టి,ప్రజలకు నీరు సరఫరా చేయడం జరిగిందని,అనేక కుటుంబాలకు వ్యక్తిగతంగా చాలా సేవా కార్యక్రమాలు అందించారని తెలిపారు.వెంకటస్వామి తనయుడు గడ్డం వినోద్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు వర్షాలు పడి



వరిపంట నష్టపోతే రైతులకు 1000 కోట్ల రూపాయల నిధులు తెప్పించి, రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు.కాకా వెంకటస్వామి నాయకత్వంలో వారి తనయులు వివేక్ వెంకటస్వామి, వినోద్ వెంకటస్వామి జైపూర్ లో 1200 మెగావాట్ల పవర్ ప్లాంట్ పెట్టించడం జరిగిందని గుర్తు చేశారు. ఓడిమి భయంతో రఘునాథ్ పిచ్చిపిచ్చి గా మాట్లాడుతున్నాడని, ఇప్పటికైనా కాకా కుటుంబం గూర్చి అవసరమైన వాక్యాలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆఫీస్,నాయకులు ఆలం శంకర్, ఆకు దారి శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, కదలి శ్రీనివాస్ రావు, సోతుకు ఉదయ్, జమాల్పురి నర్సోజి, తాడగొని కనకయ్య, మాయ లింగయ్య, ముద్రకోల కొమురయ్య, బండారి శివ, ఎల్లాకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలు అభినందనీయం..

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సభ్యుల ఆర్థిక సహకారంతో జేఎన్టీయూ హైదరాబాదులో మొదటి సంవత్సరం మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ చదువుతున్న వైరాకు చెందిన పేద విద్యార్థి తెలగారపు రామకృష్ణకు కలెక్టర్ చేతుల మీదుగా లాప్టాప్‌ను బహుకరించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సభ్యుల కృషి అభినందనీయమన్నారు. లాప్టాప్ కు ఆర్థిక సహకారం అందజేసిన చావా రమేష్ బాబు, ఏపూరి నాగేశ్వరరావు, ప్రభావతి , మద్దినేని ప్రసాదరావు, కాంపాటి చలపతిరావును పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వైవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ కుటుంబ సభ్యులు యలమద్ది వెంకటేశ్వర్లు , వెలిశెట్టి నరసింహారావు, మద్దినేని ప్రసాదరావు, చావా రమేష్ బాబు, కాంపాటి చలపతిరావు, లింగం సతీష్ పాల్గొన్నారు. లాప్టాప్ ను అందుకున్న అనంతరం తెలగారపు రామకృష్ణ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ సంస్థ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంస్థాన్‌లో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.ఈ సందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మసీద్ కమిటీ అధ్యక్షుడు యూసుఫ్ గౌస్ ఉద్దీన్, ఖురేషి హుస్సేన్,షరీఫ్ ముస్తఫా హాషం,నిజాం ఆయాన్ షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల కవాతు

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చిన్న గూడూరు మండల కేంద్రంతో పాటు గుండాంరాజుపల్లి, మంగోలిగూడెం, గ్రామాలలో చిన్న గూడూరు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఝాన్సీ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన రహదారి వెంట పోలీసు అధికారులు, సిబ్బంది, సాయుధ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. అనంతరం ఎస్సై ఝాన్సీ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికావద్దన్నారు. కుల, మత, పేద, ధనిక అనే తేడా లేకుండా ఓటు హక్కు అందరికీ సమానమని చెప్పారు. ఓటు అనే పవిత్ర ఆయుధాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ముల్కల్ల రాజేంద్రప్రసాద్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**



ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ కు రంజాన్ పండగ పర్వది రాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఆయన నివాసంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో 30 రోజులు కఠిన ఉపవాస దీక్ష నిర్వహించి, తమ భక్తీ ప్రపత్తులు చాటుతారని తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

## సిపిఎం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**





మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు పట్టణంలోని కోట బోడ లో, మండలంలో లోని అంగ్రాజుపల్లె గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడు క లు ఘనంగా నిర్వహించారు. అంగ్రాజు పల్లి గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకలకు సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి బాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిమ్మ కులాల అభివృద్ధికి మహనీయుల త్యాగం మరువలేనిదని, వారి ఆశయాలను కొనసాగిం చుటకై రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు.మనుస్మృతిని అమలు చేస్తున్న బిజెపిని వచ్చే ఎన్నికల్లో ఓడించినప్పుడే మహనీయులకు మనమిచ్చే నిజమైన నివాళులు అని తెలిపారు. మహిళలకు చదువుకునే హక్కు ఉండాలని పోరాడిన పూలే స్ఫూర్తితో గత పది సంవత్సరాలుగా బిజెపి అధికారంలో ఉండి, మహిళలు, ఆడపిల్లలకు జరుగుతున్న దుర్మార్గాలపై అరికట్టలేని ఆర్ఎస్ఎస్, బిజెపిలకు మహిళాలోకం తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా చెన్నూరు పట్టణ కార్యదర్శి భోగే నాగజ్యోతి, నాయకురాలు కుందారపు లక్ష్మీ,బండ అనసూయ, ముస్కె రమ, మీనుగు దుర్గమ్మ, లావణ్య, రజిత, పూరెల్ల సదవలి, భోగే సత్తన్న, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోడెంకి చందు, నాయకులు రాతిపల్లి నాగేష్, సిఐటియు నాయకులు కరీంబి, సిపిఎం నాయకురాలు సంకె రాజకుమారి,గ్రామస్తులు అరుణ, సరిత, రాజక్క తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

ప్రజల చేత మహాత్మాగా పిలవబడిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే అని సింగరేణి ఏరియా వర్క్ షాప్ డివైజిఎం నాగరాజు నాయక్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బహుజన వాది గొడిశెల శ్రీహరి లు తెలిపారు. పట్టణంలోని ఏరియా వర్క్ షాప్ లో గురువారం మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరించి, అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమనాథుని సుదర్శన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సామాజిక అసమానతలు మీద అలుపెరిగి పోరాటం చేయడంతో పాటు అణగారిన వర్గాల విద్యాభివృద్ధికై పోరాటం చేశారని తెలిపారు. దేశంలో అందరు సమానమే అని, విద్య ద్వారానే అందరి జీవితాలు మారుతాయని, ముఖ్యంగా శూద్రులు, అస్పృశులు, స్త్రీల విద్యకై పాటుపడి, విద్యాలయాలు స్థాపించిన



గొప్ప సమతా వాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, సత్య గౌడ్, నాగుల శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకటస్వామి, ప్రోగ్రాం ఆర్గనైజర్ రాజేశ్వరరావు, ఏఐటియుసి (ఎస్సిడబ్ల్యాయు) వర్క్ షాప్ పిట్ కార్యదర్శి సిహెచ్చి శర్మ, నాయకులు పెద్దపల్లి బానయ్య, కంది శ్రీనివాస్, పారుపల్లి రాజేశం, ఐఎన్టియుసి నాయకులు చంద్రశేఖర్, సిఐటియు నాయకుడు బేతి భరత్, టిబిజికెఎస్ నాయకుడు రావు కొండల్ రావు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే ఆశయాసాధనకు కృషి చేయాలి

**ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చందు**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**



మహాత్మ జ్యోతిబాపూలే జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చందు తెలిపారు. గురువారం పట్టణంలోని మార్కెట్ సెంటర్ లో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది మహాత్మ పూలే అని కొనియాడారు. అదేవిధంగా మహిళల విద్య హక్కు కోసం ఎనలేని కృషి చేసి, వారికి విద్యను అందేలా చేసిన మొదటి వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని తెలిపారు. సతీసహగమనం, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమించి, వాటిని అరికట్టేందుకు కృషి చేశారని తెలిపారు. ప్రజల హక్కుల కోసం నిరంతరం పాటుపడ్డారని, అణగారిన కులాలపై జరుగుతున్న దాడులు వివక్షకు వ్యతిరేకంగా పోరాడరని, మరణించేంతవరకు తాను నమ్ముకున్న సిద్ధాంతాన్ని వీడకుండా ప్రజల కోసమే పనిచేసిన నిస్వార్థ సేవకుడు పూలే అని కొనియాడారు. ఆ మహనీయునికి ప్రభుత్వాలు భారతరత్న అవార్డు అందజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కుల జనగణన కూడా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కుల సంఘాల నాయకులు పోలు శ్రీనివాస్, సోత్కు సుదర్శన్, గాండ్ల సంజీవ్, నర్సోజి, దేవేందర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం

**బిజెపి మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**



సంస్థాన్ నారాయణపురం పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం బీ.జే.పీ నారాయణపురం మండలం ఉపాధ్యక్షుడు సంపతి సుధాకర్ రెడ్డి.అనంతరం ఆయన మాట్లాడుతూ సుస్థిర సమర్థ ప్రభుత్వము బిజెపి పార్టీకే సాధ్యం అని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలనలో జటిలమైన సమస్యలను పరిష్కరించడని కొనియాడారు.10 సంవత్సరాల పాలనలో కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ అమలు చేసిన ప్రజాసంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎంతో సంతృప్తితో ఉన్నారన్నారు.ఆయుష్మాన్ భారత్,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,విశ్వకర్మ, రైతు నిధి,ఉద్యోగ రంగ రిజర్వేషన్లు,తదితర అన్ని పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందారని కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
10-04-2024
6

# మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్,ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారుడు,అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు,అణగారిన వర్గాల, మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన ధీరుడు, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఆయన గురించి పలువురు మాట్లాడుతూ భారతదేశ బడుగులకు చదువులు నేర్పిన తొలి మహాత్ముడు బహుజన జీవుల జీవన దీపం, కుల వివక్షతకు వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడి అండగా నిలిచిన పోరాట యోధుడు,విద్య ద్వారానే సమాజ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త,సామాజిక తత్వవేత్త శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిద్దామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఘోరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మం దుగుల బాలకృష్ణ, అల్లందేవి చెరువు మాజీ సర్పంచ్ సూరి యాదయ్య గౌడ్, మల్లారెడ్డిగూడెం ఎంపీటీసీ సభ్యులు నర్రి పావని నరసింహా గారు,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లపల్లి లక్ష్మణ్,బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ,మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షు రాలు చెరుకు సత్తమ్మ,సంస్థాన్ నారాయణపూర్ మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహా, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల వెంకటేష్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాశం రాములు, తెలంగాణ భిక్షం,రాసాల యాదయ్య,బీసీ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొత్త భాను,ఉపాధ్యక్షులు కొల్లూరు నవీన్, బీసీ సంఘం నాయకులు సిద్ధ గొని శ్రీనివాస్ గౌడ్,సిలివేరు సైదులు, మొగుదాల ప్రదీప్, వినుకొండ శీను,వెంకటేష్, పానుగొతూ తరుణ్,వీరమల్ల రామకృష్ణ,తరుణ్ నాయక్,గూడ పవన్,కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కళాకారులకు బిజెపి భరోసా యాత్రను విజయవంతం చేయాలి

వంగరి రఘు పద్మశాలి,బిజెపి జిల్లా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం చేనేతకు అండగా భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పర్యటన. ప్రస్తుత పరిస్థితిలో చేనేత కళాకారుల ఉత్పత్తులు అమ్ముడుపోక కడు పేదరికం అనుభవిస్తున్నారు.కరోనా సమయం నుండి చేనేత కళాకారుల ఉత్పత్తులు అమ్ములు పోవడం లేదు,చేనేత కళాకారులకు అండగా భరోసా యాత్రను చేస్తున్నారు.తేదీ 12-4-2024 ఉదయం 8-45 నిమిషాలకు భూదాన్ పోచంపల్లి లో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులు అర్పించి యాత్రను కొనసాగిస్తారు.మధ్యాహ్నం 2-30 నిమిషాలకు సంస్థాన్ నారాయణపురం లోని చేనేత సహకార సంఘం వరకు యాత్ర కొనసాగుతుందని,ఈ యొక్క యాత్రను దిగ్విజయం చేయాలని బిజెపి జిల్లా నాయకులు వంగరీ రఘు పద్మశాలి కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త

బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి గణం నరసింహ్మా కురుమ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ, హయత్ నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే జంట విగ్రహాలాకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని గణం నరసింహ కురుమ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు కుల వివక్షతకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త సామాజిక దర్శానికుడు పూలే అని కొనియాడారు. బిసి 'మాలి' కులానికి చెందిన గోవిందరావు పూలే. చిమనాబాయి పూలే. దంపతులకు 1827 ఏప్రిల్ 11న జన్మించారాని తండ్రి గోవిందరావు పూల వ్యాపారం చేయడం వల్ల వారి ఇంటి పేరు పూలే గా మార్పు చెందింది అన్నారు. 13 ఏళ్ల ప్రాయంలో జ్యోతిరావు పూలే కి 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగింది అన్నారు. బ్రాహ్మణ స్నేహితుడు ఆహ్వానం మేరకు వివాహంనకు జ్యోతిరావు పూలే వెళ్లగా కులవ్యక్షతకు గురికావడం జరిగింది. ఆ క్షణం నుండి కులవ్యవక్షతకై పోరాటం మొదలు పెట్టినారని అన్నారు. కుల వివాక్షతపై మార్పు రావాలంటే సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి స్త్రీలు విద్యావంతులు కావడం కోసం బాలికల పాఠశాలలు నెలకొల్పడం జరిగిందని అందరికీ ఆదర్శంగా ఉండడం కోసం ముందుగా తన భార్య సావిత్రినీ పాఠశాలకు పంపిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ పాఠశాలల్లో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం వల్ల అణగారిన వర్గాలకు చెందిన కులాల వారిని అంటరాని వారిగా చూసే ఆనాటి బ్రాహ్మణీయ ఉపాధ్యాయులు ఎవరు ముందుకు రాకపోవడంతో జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రి సాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే కూడా అనేక అవమానాలకు గురై పాఠశాలకు వెళుతుంటే అగ్రకులాలకు చెందినటువంటి వారు ఆమెపై పెడ బురద చల్లినటువంటి సందర్భంలో కూడా ఆమెకు మనోధైర్యాన్ని ఇచ్చి ఒక చీరను సంచిలో పెట్టుకొని వెళ్ళమని చెప్పి పాఠశాలకు వెళ్లిన తర్వాత ఆ పేడ బుడద చల్లిన చీరను మార్చుకొని విద్యార్థులకు పాఠశాలలో విద్య నేర్పినటువంటి మహానుభావురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే విగ్రహం నిర్మాణం కమిటీ చైర్మన్ ఎర్ర రవీందర్.బీసీ సంక్షేమ సంఘం నాయకులు గణం ఆంజనేయులు కురుమ.కడెం మహేష్ కురుమ.మాదగోని యద్దయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద పట్టణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్, ప్రధాన కార్యదర్శి తడిగొప్పుల రవిరాజ లు మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంఘసంస్కర్త, కులవివక్ష పై పోరాడిన యోధుడు, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషి చేశారని, విద్యతోనే సామాజిక అసమతలు తొలగుతాయని నమ్మి, ప్రతి ఒక్కరికి విద్యా అందించాలని ఆయన, సతీమణి సావిత్రి బాయ్ పూలే లు ఎంతగానో కృషి చేశారని తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పూలే సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ల జీవిత చరిత్రలను పాఠ్య పుస్తకాలలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జాడ క్రాంతి కుమార్, వి సాగర్ బాబు, డి ప్రభాకర్, బేర వేణుగోపాల్, పోలు సంపత్, బొలిశెట్టి రాజయ్య, కటకోజ్వల వేణు,ఎం సంపత్, రామసాని శేఖర్, బాకం రవి, గరిగె సుమన్, ఎం సత్యనారాయణ, గట్ల సారంగపాణి, పూసాల రాజేందర్, ఆకునూరి లక్ష్మీనారాయణ, కె రాజయ్య, అనుప మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నారాయణపురం ఎంపీపీ

గుత్తా ఉమ ప్రేమ్ చందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిశారు. భువనగిరి పార్లమెంట్ ఎంపీ నియోజకవర్గస్థాయి మీటింగ్లో పాల్గొని,రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భువనగిరిలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీపీ, నాయకులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం ఎస్సై జగన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం శివాలయం చెక్ పోస్ట్ వద్ద నారాయణపురం ఎస్సై జగన్, ఆధ్వర్యంలో వనవాహనాలను తనిఖీ చేశారు.పార్లమెంట్ ఎన్నికలవేళ శాంతిభద్రతలకు అఘాతం కలిగించేటువంటి ఎలాంటి కార్యక్రమాలను సహించబోమని, శాంతి భద్రత పరిరక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎస్ఐ జగన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ మహేందర్ రెడ్డి. కానిస్టేబుల్స్ శాంతయ్య, సత్యనారాయణ,సతీష్,జంగులు సతీష్,తదితరులు,పాల్గొన్నారు.

## ఎస్సై జగన్ ఆధ్వర్యంలో రాత్రి వేళ దొంగతనాల పట్ల అవగాహన

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో గల సర్వేల్లో నారాయణపురం పోలీస్ స్టేషన్ ఎస్సై జగన్ ఆధ్వర్యంలో రాత్రులు జరుగుతున్న దొంగతనాల గురించి ప్రజల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు.ఎస్సై జగన్ మాట్లాడుతూ రాత్రి వేళల్లో ఇళ్లల్లో దొంగతనాలు భావుల దగ్గర మేకలు గొర్లు పశువులు జీవరాసులను దొంగలించడం జరుగుతుంది.కాబట్టి గ్రామాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు ఉన్నట్లయితే వెంబటే పోలీస్ స్టేషన్ కు తెలుపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపన కోసం తపించిన మహాత్మా జ్యోతిబా పూలే



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సమానత్వం, స్వేచ్ఛ, ఐక్యత కూడిన సమాజాన్ని కాంక్షిస్తూ వెనుకబడిన వర్గాల ప్రజల, మహిళల అభ్యున్నత కోసం నిరంతరం కృషి చేస్తూ, నిరంతరం సమ సమాజ స్థాపనకు పరితపించిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే అని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు కొనియాడారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన బాంధవుడని, సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్యం స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, సిబ్బంది బెక్కం ప్రసాద్, ఇచ్చినూరి రవీందర్, గోలే అశోక్, చక్రవర్తి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్ లో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - గట్టుప్పల్



గట్టుప్పల మండల కేంద్రంలో ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపిన గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం గట్టుప్పల గ్రామ శాఖ అధ్యక్షుడు సామల యాదయ్య మరియు గట్టుప్పల ఏఎస్ఐ ముస్లిం మత పెద్దలు అబ్దుల్ ఖదీర్ సాబ్ ఎండి రబ్బాని ఎండి పాషా ఎండి జల్లు ఎండి ఆరిఫ్ ఎండి వాజిద్ ఇక్బాల్ ఎండి అబ్బాస్ ఎండి ఖలీల్ ఎండి నయీమ్ ఎండి యూసుఫ్ ఎండి వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల పై దౌర్జన్యం

చెరువు లూటీ చేసిన గ్రామస్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె గురువారం మండల కేంద్రం లో పోలీస్‌స్టేషన్ కు ఎదురుగా ఉన్న తుమ్మల చెరువులో మోతె గ్రామానికి చెందిన మత్స్యకారుల సొసైటీ చాపల చెరువు లో సుమారుగా పదిహేను సంవత్సరాల క్రితం ఒక సొసైటీ ఏర్పాటు చేసి స్వంత డబ్బులు మరి కొంత ప్రభుత్వ సహకారం తో గత పది సంవత్సరాలుగా చెరువులో చేపల పెంపకం చేసి ఉపాధి పొందుతున్నారు. గత ఏడాది కాలం క్రితం నుంచి సొసైటీ సభ్యుల మధ్య అభిప్రాయ భేదాలు రావడంతో రెండుగా చీలిన సొసైటీ లో నిత్యం ఘర్షణలు చోటు చేసుకోవడంతో పలు మార్లు సొసైటీ సభ్యులు చర్చలు జరిపిన ప్రయోజనం లేకపోవడంతో చిలికి చిలికి గాలివానల మారిన పరిస్థితులకు అనుగుణగా గతంలో గడిసిన ప్రభుత్వం ^ో అధికారం అండతో గ్రామ ప్రజలకు చెరువులో చేపలు ఇవ్వడం, రేటు విషయంలో అనేక సార్లు గ్రామ ప్రజలు ఘర్షణ పడ్డారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని రెండు కుంటలలో మత్స్య సొసైటీ సభ్యులు పోసిన చేపలు ఇటీవల సుమారు వారం రోజుల క్రితం నుంచి రాత్రి వేళలో లూటీ చేయడం తో ప్రస్తుతం మండలంలో గ్రామంలో అధికార పార్టీ అండతో మండల కేంద్రంలోని రెండు చేపల కుంటల ను లూటీ చేయడం ఏమిటని పలువురు సొసైటీ సభ్యులు పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసినప్పటికి స్పందించడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. సొసైటీ చెరువుల లూటీ చేయడంతో గ్రామంలో రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు పరాకాష్ట అని పలువురు విస్తు పోతున్నారు. ఈ చర్యలకు ముగింపు దశకు ఎప్పుడు చేరుకుంటుందని పలువురు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

## సర్వేల్‌లో ఘనంగా రంజాన్ పండుగ




టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సర్వేలు గ్రామంలో రంజాన్ పండుగ పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ఫలించాలని ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరు ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలో సమాజానికి ఉపయోగపడే అల్లా బోధనలు ప్రార్థనలు ప్రతి ఒక్కరూ పాటించాలని మత సామ్రాజ్యానికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ముస్లిం సోదరులు చేస్తున్న ఘోటోర ఉపవాస దీక్షలు ఎంతో పవిత్రమైన పెద్దదిగా భావించే రంజాన్ పండుగను ప్రశాంతత వాతావరణంలో సంతోషంగా కలిసిమెలిసి ఉండాలని ముస్లిమ్ సోదరులతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మత పెద్ద మరియు సర్వేలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షబ్బీర్,ఎస్.కె షమీం,ఎస్.కె హుస్సేన్ బాబా, ఎస్.కె చిన్న బాబా,ఎస్.కె ఏక్ బాల్,ఎస్ కే జమాల్,సోయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కడారి వినయ్ పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కడారి వినయ్,తన పుట్టినరోజు సందర్భంగా తన అభిమాన నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావు,ని కలిసి దీవెనలు పొందారు.ఈ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్రా ప్రశాంత్ రెడ్డి,రాసల శివ,చిలువేరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
09-04-2024



# బడుగుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




కులాల మధ్య చిచ్చు పెడుతూ మతం పేరుతో తమ రాజకీయ పబ్బం గడుపుకుంటూ దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రాకుండా ఉండేందుకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలను పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు రెవిన్యూ పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సామాజిక విప్లవకారుడు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్రలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన జ్యోతిబాపూలే వర్ణ వ్యవస్థతో వర్ణ వ్యవస్థతో కూనరిలుతున్న సమాజానికి సంస్కారం నేర్పారని కొనియాడారు. అణగారిన వర్గాల ఎదుగుదలకు విద్య సరైన ఆయుధమని భావించి పాఠశాలలు నెలకొల్పారని, స్త్రీ విద్యను ప్రోత్సహించారని బాల్యవివాహాలను వ్యతిరేకించి వితంతు పునర్వివాహానికి నాంది పలకారని వివరించారు. అన్ని వర్గాల వారికి విద్య ఉపాధి రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని చెప్పారు. బడుగుల అభ్యున్నతికి కృషిచేసిన జాతీయ నాయకులు సంఘసంస్కర్తల జయంతి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా వారి ఆశయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. వెనకబాటు కులతత్వం తదితర అనేక కారణాల వల్ల భారతీయ సమాజం ఇతర సమాజల కంటే సంక్లిష్టమైన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే అవతార పురుషుడిగా అవతరించి బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, నిన్న వర్గాలు గుర్తించి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. స్వాతంత్రోద్యమానికి ముందు సాంఘిక సంస్కరణ ఉద్యమం ద్వారా సమాజంలోని వివిధ రుగ్మతలను రూపుమాపేందుకు పూలే విశేషంగా కృషి చేశారన్నారు. భారతదేశంలో మహోన్నత సంఘసంకర్త అని, పూలే దంపతులు సమాజం కోసం తమ జీవితాన్ని త్యాగం చేశారన్నారు. పూలే తన భార్య సావిత్రిబాయికి విద్యాబుద్ధులు నేర్పించి మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా నిలిచిపోయేలా చేశారని అన్నారు. ఆమె స్ఫూర్తితోనే ప్రస్తుతం మహిళలు ఉన్నత విద్యావంతులై అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఎందరో మహానుభావులు పూలేను తమ గురువుగా భావించి రాణిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మతం పేరుతో దేశ ప్రజలను మభ్యపెడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి గద్దెనెక్కేందుకు కుట్రలు పన్నుతుందని, మోడీ ప్రభుత్వం గతంలో దేశ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే బిజెపి పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరి సింగ్ నాయక్, దాసరి ప్రసాద్, చిలుకూరి పుల్లయ్య, ధూపం నిరంజన్, మధు, ఆవుల యాదగిరి, దాసరి నారాయణ, సిహెచ్ నారాయణరెడ్డి, దేవమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరిమనులకు రంజాన్ శుభాకాంక్షలు

**కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, జీవిఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మూసాపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చున్ను పాషా ఏర్పాటు విందుకు హాజరై ముస్లిం సోదర సోదరిమనులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్, ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, రఘు, శివ సంజీవ రావు, కే.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## షాజహాన్‌కు రంజాన్ శుభాకాంక్షలు

**తెలియజేసిన కూకట్ పల్లి స్థానిక పెద్దలు, సీనియర్ పాత్రికేయ మిత్రులు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పవిత్ర రంజాన్ పర్వదిన సందర్భంగా కూకట్ పల్లి బీసీ సీనియర్ నాయకులు షాజహాన్ నివాసంలో వారిని, వారి కుటుంబ సభ్యులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన కూకట్ పల్లి పెద్దలు దామోదర్ రావు దంపతులు, సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్, పరమేశ్వర్, జై కుమార్ గుప్తా, మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీసీ సమాజ్ జర్నలిస్టు ఫోరం సభ్యులు తెల్ల హరికృష్ణ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుకని తెల్ల హరికృష్ణ పేర్కొన్నారు. క్రమశిక్షణతో ఉండటం, ఐకమత్యంతో మెలగటం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని, మనిషి లోని చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప రంజాన్ అని కొనియాడారు.

## ఘనంగా తాత్విక మూల పురుషుడు జ్యోతిబా పూలే 198వ జయంతి ఉత్సవం

**మహనీయుల ఆశయాలను కొనసాగించడానికి కృషి చేయాలి : ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




తాత్విక మూల పురుషుడు మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతి ఉత్సవాన్ని పూలే జంక్షన్ మహబూబాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యోతిబా పూలే విగ్రహ స్ఫూర్తి ప్రదాత భీమ్లా నాయక్ హాజరై, ఘనంగా నివాళులర్పించారు. మహనీయుల ఆశయాలను కొనసాగించడానికి మనమంతా పాటుపడాలని, వారు కోరుకున్న సమాజాన్ని సాధించే క్రమంలో నిరంతరం కృషి చేయాలని, పూలే అంబేద్కర్ ఆశయాలను విద్య అనే ఆయుధం ద్వారా సాధించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, బామ్ సేఫ్ రాష్ట్ర కార్యదర్శి భూక్య వీరన్న ,జిల్లా నాయకులు సురేష్ ,ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షులు జి మధు, గ్రంథపాలకుల సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్లి అశోక్, టి జి ఓ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గణేష్ ,టీజీవో మహబూబాబాద్ జిల్లా నాయకులు ధూపటి శ్రీనివాస్, వేముల రవీందర్, లెక్చరర్ కుమార్, రాష్ట్ర క్రీడల నిర్వహణ అధికారి ఈర్యా నాయక్ ,గిరిజన నాయకులు భీమ నాయక్ పాల్గొన్నారు..

## చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

**వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం గురువారం బాలానగర్ డివిజన్ లో బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవికాలం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు...!

**రెడ్యానాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల ముస్లిం సోదరులకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ రంజాన్ పవిత్ర పండుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు అతి పెద్ద పండుగ రంజాన్ అని దీన్ని ఈద్, ఈద్-ఉల్-ఫితర్ అని కూడా అంటారని అన్నారు. ముస్లిం సోదరులు ఈ పవిత్ర పండుగను నిర్వహించుకుంటూ ఆరోజు పవిత్ర ఖురాన్ ను చదువుతూ, ప్రార్థనలు చేస్తారని ఈద్-ఉల్-ఫితర్ పండుగ పవిత్ర రంజాన్ మాసం ముగింపు దశకు వచ్చిందని సూచిస్తుందని అన్నారు. రంజాన్ మాసంలో చేసిన కఠిన ఉపవాస దీక్షలకు ఈద్-ఉల్-ఫితర్ పండుగతో ముగింపు వచ్చేస్తుందని తెలిపారు. అల్లా ఇచ్చే ఆశీర్వాదాలు ఎప్పటికీ మిమ్మల్ని కాపాడాలని, మీలో ఆశా, విశ్వాసం పెరిగేలా చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఉగ్గంపల్లి ముస్లిం సహోదరులతో కలిసి సేమియా పాయసాలు సేవించారు.

## బిజెపి యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా గుజ్జ, ఎలిజాల శ్రీను

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా ఎ గుజ్జ గ్రామానికి చెందిన ఎలిజాల శ్రీను ను బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ ,ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ లేని గుజ్జ గ్రామంలో ఒక టీం గా ఏర్పడి పార్టీని స్థాపించి ఎన్నో ఆటుపోట్లకు ఎదురై,సవాళ్లను అధిగమించి ప్రత్యర్థి పార్టీలను దాటుకుంటూ ప్రజాసేవ ద్వారా అంచలంచలుగా గుజ్జ గ్రామంలో పార్టీ క్యాడర్ పెంచుకుంటూ ఒక బలమైన శక్తిగా బిజెపి అవతరించడంలో ముఖ్య పాత్ర పోషించిన గుజ్జ గ్రామ బిజెపి నాయకుడు ఎలిజాల శ్రీను. పార్టీ అప్పచెప్పిన ఏ బాధ్యతను అయినా కర్తవ్యంతో నిర్వహిస్తానని, గుజ్జ గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా మేమంతా పని చేస్తామని, నాతో ఎప్పుడూ మద్దతుగా ఉండే గుజ్జ గ్రామ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్ రెడ్డి కి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరారెడ్డి కి, జిల్లా కార్యదర్శి దేవేందర్ కి, శివాజీ కి,జక్కల రాజు కి, సత్తయ్య కి,మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ కి,మహేందర్ రెడ్డి కి, ఉష్కాగుల గిరికి, నా బాధ్యతకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు..

**నివాళులర్పించిన జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సామాజిక వ్యవస్థ, సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, విద్య తదితర అంశాలలో ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , పసుపులేటి ప్రసాద్ , కలిగినీడి ప్రసాద్, హరీష్ శిరిగినీడి ,షణ్ముఖ , మండలి అనిల్ , పులగం సుబ్బు, కావలి వెంకటేష్,వాయు కుమార్ అడబాల,మణికంఠ గన్న భక్తుల , సాయి ప్రసాద్(బీజేవైఎం కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్),సాయి మూసాపేట్ డివిజన్ బిజెపి జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు..



## బహుజనల జీవన దీపం మహాత్మా జ్యోతిభాపూలే

**వర్దన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



భారతదేశ బడుగు, బలహీన వర్గాలకు చదువు నేర్పిన తొలి మహాత్ముడు, బహుజన జీవుల జీవన దీపం మహాత్మా జ్యోతి భాపూలే అని వర్దన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ కొనియాడారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పూలే 197వ జయంతి వేడుకల్లో వర్దన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు ఉండాలని, స్త్రీలు సంఘంలో భాగస్వామ్యం కావాల్సిందేనని పోరాటం చేసి దేశాన్నే మేల్కొల్పిన మహనీయుడు అని తెలిపారు. బావితరాలకు స్ఫూర్తినిచ్చిన గొప్ప సంఘసంస్కర్త, అంటరాని తనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక కార్యకర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. ఆశయ సాధనకు నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకొని బావితరాలకు మార్గదర్శకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కౌన్సిలర్ సమ్మెట సుదీర్, మాజీ వార్డు సభ్యులు సిలువేరు శ్రీధర్ యాదవ్, ఐత యాకాంతం, సీనియర్ నాయకులు ఐత సుధాకర్, దుబ్బాక శివ, పులి శ్రీనివాస్, పాక సుజాత, కొండేటి బాలకృష్ణ, పెద్దబోయిన దేవేంద్ర, చింత మురళి, హన్మకొండ సుధాకర్, తుమ్మల యాకుబ్, బెజ్జం పాపారావు, రామగిరి వంశీ, మల్లెపాక భాస్కర్, కొండేటి సుధాకర్, దుబ్బాక రాజు, రామగిరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులందరికీ

**రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియ జేసిన జగదీశ్వర్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హాఫీజ్ పెట్/మాదాపూర్/అల్విన్ కాలనీ డివిజన్ మైనారిటీ సోదరులను వారి నివాసంలో కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎం.బి.సి చైర్మన్ జేరిపేటి జైపాల్. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌడ్,కనకమామిడి నరందేర్ గౌడ్,జామీర్,సయ్యద్ తహెర్ హుస్సేన్,మనెపల్లి సాంబ శివరావు, ప్రభాకర్,రెహ్మాన్,మరేళ్ల శ్రీనివాస్,పట్వారీ శశిధర్,శిరీష సత్తుర్,సుదర్శన్,మూర్తి,అశోక్ గౌడ్,రవి,రాజా,మాజర్ ఇతర నాయకులు తదితరులున్నారు.

TIMES OF VARTHA (12-04-24)_times of varha main (13-2).qxd 4/12/2024 6:08 AM Page 8



# యాదాద్రి జిల్లాలో ఘనంగా జ్యోతిరావు పూలే 174 వ జయంతి వేడుకలు

## బడుగు బలహీనవర్గాల ఆదర్శనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలకు ఆదర్శనీయుడని , ఆయన 174 వ జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు ఘనంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జగ్ దేవపూర్ చౌరస్తాలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశం యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తంగళ్ళపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్, పోతన ప్రమోద్ కుమార్, బహుజన నాయకులు, వెనుకబడిన వర్గాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ, అణగారిన కులాలకు విద్యను అందించడంలో ఆయన ఎనలేని కృషి చేశారని కొనియాడారు.. అలాగే అణగారిన వర్గాల అభివృద్ధి, వారికి రాజకీయ న్యాయం అందించడానికి నిరంతరం పోరాటాలు నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పూలే వారి జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. వారు నమ్మిన ఆశయ సాధన కోసం తన భార్య ను తీసుకొని పూనా నగరం తో పాటు వేద ప్రాంతాలలో పాఠశాలల ఏర్పాటు ఆవశ్యకత, అనగానిన వర్గాల విద్య వ్యాప్తి కోసం కృషి చేశారని తెలిపారు. 18 వ దశాబ్దంలో బాల్యవివాహాలు సతీసహగమనం నిర్మూలన వంటి వాటిపై ఉద్యమాన్ని నిర్మించి ప్రజలు అవగాహన కల్పించారు. బ్రాహ్మణ ఆలోచన విధానాల్లో ఉన్న సమాజాన్ని వ్యతిరేకిస్తూ తన భార్యను విద్యావంతురాలుగా చేసి ఆనాటి సమాజంలో స్త్రీలకు విద్య అవశ్యకతను గురించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పేద రాజకీయ వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఐకమత్యానికి ప్రతీక రంజాన్ పర్వదినం

## ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అన్వర్, అప్సర్ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసిబి బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు వారి ఇంటికి వెళ్లి, అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకమత్యానికి ప్రతీక రంజాన్ పర్వదినమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ, మాజీ బ్లాక్ అధ్యక్షుడు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్ తుమ్మల రవీందర్, పులి శ్రీనివాస్, అయిత సుధాకర్, యాకాంతం, దుబ్బాక శివ కుమార్, బెజ్జం పాపారావు, మహిళా నాయకురాలు పెద్దబోయిన దేవేంద్ర, పాక సుజాత, మల్లేపాక భాస్కర్, కొండేటి సుధాకర్, చింత మురళి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త- జాజిరెడ్డిగూడెం



పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వీర పాపయ్య,సామాజిక వేదిక నాయకులు దడిపెల్లి వెంకట్, బందెల అర్వపల్లి,మచ్చ నర్సయ్య,సిపిఎం పార్టీ నాయకులు బొజ్జ శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,మోరపాక సత్యం, దిర్శనపు కృష్ణమూర్తి,నర్సింగ శ్రీనివాస్ గౌడ్,శిగ నసీర్ గౌడ్,బైరబోయిన నాగయ్య,జెరిపోతుల సోమయ్య,మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా భువనగిరిలో రంజాన్ పండుగ ప్రార్థనలు





## ఈద్గా ప్రాంగణాల్లో శుభాకాంక్షలు తెలిపిన వివిధ రాజకీయ పార్టీల నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు 30 రోజులు ఉపవాసాలు భక్తి శ్రద్ధలతో భగవంతుని సన్నిధిలో ఉండి నెలవంకను చూసిన అనంతరం ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ పండుగ ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ నమాజ్ అనంతరం కులమతాలకు అతీతంగా ఆలింగనము చేసుకుంటు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. పేద రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ముస్లిం సోదరులకు ఈద్గాలో శుభాకాంక్షలు తెలిపారు.



# సామాజిక సంస్కర్తల దార్శనికుడు పూలే

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

సామాజిక సమానత్వం, సామరస్యత కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని దళిత రత్న ఐత మల్లేష్ అన్నారు. గురువారం రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 197వ జయంతిని పురస్కరించుకుని దళిత రత్న అయిత మల్లేష్, దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గబ్బేట బాబు, మాజీ ఎంపీపీ కంజర్ల ఎల్లయ్య, తీన్మార్ మల్లన్న టీమ్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి గాడిపల్లి యాకన్న మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయిత మల్లేష్ మాట్లాడుతూ... స్త్రీ విద్య కోసం కృషి చేసిన జ్యోతీరావు పూలే సమాజంలోని అసమానతలను పోగొట్టడానికి, స్త్రీ, పురుషుల మధ్య లింగ వివక్షతను తొలగించడానికి ఆయన విశేషంగా కృషి చేశారని అన్నారు. ప్రపంచాన్ని మార్చగల సాధనం విద్య ఒక్కటే అని, సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి ప్రజలు జ్ఞానవంతులు కావాలని ప్రగాఢంగా నమ్మాడు. మొదటగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, బాల, బాలికలకు పాఠశాలలను ప్రారంభించిన గొప్ప వ్యక్తి జ్యోతిబా పూలే అని కొనియాడారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలలో అక్షర చైతన్యం నింపడానికి చేసిన కృషిని గౌరవిస్తూ 1888లో ముంబాయికి చెందిన సామాజిక సంస్కర్త రావ్ బహుదూర్ విఠల్ రావు కృష్ణాజీ వాండేకార్, కొంతమంది ప్రజలు కలసి మహాత్మా అను బిరుదును జ్యోతీ బాపూలేకి ప్రదానం చేశారు. 19వ శతాబ్దంలో జ్యోతి బాపూలే ప్రారంభించిన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం అనే మహోన్నత ఆశయాన్ని 20వ శతాబ్దంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సైతం స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించారు. ఆశాజనకమైన సమసమాజ నిర్మాణం జరగాలంటే ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించాలని పూలే విశ్వసించాడు. బానిసత్వాన్ని, కుల వివక్షతను నిశితంగా విమర్శిస్తూ పూలే రాసిన గులాంగిరి, సేద్యగాడిపై ఛర్నాకోలా వంటి రచనల అధ్యయనం బడుగు, బలహీన వర్గాల సమాజాన్ని చైతన్యపరచి వారి ఆలోచనా విధానాన్ని ఈనాటికీ ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. విశాల మానవ ధర్మానికి సంబంధించిన అవగాహనను ఆనాటి సమాజంలో కలిగించడానికి సత్య శోధక్ సమాజం అనే సంస్థను ఏర్పాటు చేసి మనమంతా దేవుని సంతానం దేవుని దృష్టిలో



మనందరం సమానం అని, ఈ భేద భావాలు మనం సృష్టించుకొన్నవే అని పేర్కొన్నారు. నిర్బంధ విద్య, స్వదేశీ భావన, నిరాడంబరతని అలవర్చేందుకు సత్యశోధక సమాజం ఎంతో అవసరమని... ఇవే ఈ సంస్థ లక్ష్యాలు అని పూలే ప్రకటించాడు. ధనుంజయ్ కీర్ రచించిన పూలే జీవితచరిత్రలో సామాజిక విప్లవాల పితామహుడిగా మహాత్మా జ్యోతీరావ్ పూలేను అభివర్ణించాడు. పూలే ప్రజాస్వామిక వ్యవస్థను అభిలషించాడు. మూఢవిశ్వాసాలను వ్యతిరేకించాడు. వైదిక హిందూ ఆధిక్యతావాదాన్ని విమర్శించాడు. పూలే యిజంలోని ప్రాథమిక అంశం మానవతావాదం. పూలే ప్రపంచ పౌరహక్కుల, మానవ హక్కుల ఉద్యమ నిర్మాతల్లో, సిద్ధాంతకర్తల్లో ఒకరు. తన జీవితాన్నే ప్రజాసేవకై అర్పించిన యోధుడు మహాత్మా జ్యోతీబా పూలే సామాజిక సమానత్వం, సమరసత కోసం కృషి చేసిన పూలే ఆలోచనలను ఆచరిస్తూ, ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడిపెల్లి సారయ్య, ఐత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మేధావి, సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను గురువారం ఐనవోలు పాఠశాలలో ప్రిన్సిపల్ రాజేంద్రచారి పూలే ఫోటోకి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పూలే నాడు ప్రతి వ్యక్తికి విద్యా అవసరం అని తలచి, ఆదర్శవంతంగా విద్యావిధానం పేదవారికి అందాలని విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. పూలే గొప్పతనాన్ని పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు. సమాజంలో కుల పరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:




హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా సామాజిక కార్యకర్త రాజారపు రాజ్కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మొదటిసారి పాఠశాలలు ఏర్పాటు చేసిన మహనీయుడని అన్నారు. విద్య వ్యాప్తి ద్వారా కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూఢనమ్మకాలను అంతం చేయడానికి ఎనలేని కృషి చేశారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలగా అణచివేతలకు గురైన, బడుగు బలహీన వర్గాలలో ఆత్మస్థైయం కల్పించడు, ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ మెంబర్ ఆడెపు నరేష్, సోషల్ సర్వీస్ మెంబర్ ఉప్పునుతుల రమేష్, అమరవాది శివకుమార్, ఉప్పునుతుల కృష్ణంరాజు, అశోక్ చాంగల్, సోషల్ సర్వీస్ మెంబర్ అమరవాది కుమార్, సోషల్ సర్వీస్ మెంబర్ ఓదెల రాజు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటికి పైప్ లైన్ ను ఏర్పాటు చేసిన అధికారులు

## పరిశీలిస్తున్న గ్రామ ప్రత్యేక అధికారి

టైమ్స్ ఆఫ్ వార్త- జాజిరెడ్డిగూడెం

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉగాది పండుగ రోజున త్రాగునీరు తమకు అందడం లేదని తిమ్మాపురం క్రాస్ రోడ్ వద్ద గల కాలనీవాసులు జనగాం-సూర్యాపేట జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం గ్రామ ప్రత్యేక అధికారి శశిధర్ రెడ్డి అక్కడే ఉండి నీటి కోసం పైప్ లైన్ పనులను



పరిశీలించారు. గ్రామంలో తాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తానన్నారు. ప్రజలకు ఏ సమస్య ఏర్పడిన తెలియజేయాలని సూచించారు. వారి వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి, ఏఈవో సత్యం,పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల వ్యవసాయ అధికారి ఆర్ శశిధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాకులతో మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలతో ధాన్యం నిల్వ లేకుండా చూడాలని ధాన్యం కాంటాలలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చేటప్పుడు ధాన్యం ఆరబెట్టుకొని తీసుకొని



రావాలని తేమ శాతం ఆధారంగా కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు నిర్వహించాలన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. వారి వెంట కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఉన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066